

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసిపి ఓర్వలేని తనంతో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిపై విష ప్రచారాన్ని చేస్తుంది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



సోమవారం 22.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 61 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# ఇంటింటికీ యోగా.. గ్రామ గ్రామాన మందిరాలు!

**సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం**

**స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా కేంద్రాలు**

**ఆగస్టు 15 నుంచి సంజీవని అమలు:సీఎం చంద్రబాబు**








**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో యోగా మందిరాలను నిర్మిస్తామని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు రామ్ దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సీఎం చంద్రబాబు యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సీఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజీఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రామ్ దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రధాని మోదీ ప్రపంచానికి భారతదేశ శక్తిని చాటుతున్నారు... దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు... ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారతదేశం. ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ పెంచేది యోగానే. యోగాను ప్రజలకు దగ్గర చేసిన రామ్ దేవ్ బాబా కృషి అమోఘం. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్ తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**యోగా కోసం ప్రత్యేక పోర్టల్ :** "యోగాంధ్ర-2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం.

మిగతా 2లో...

## రైతులకు మోదీ భరోసా!



- **పీఎం-కిసాన్ 23వ విడత నిధుల విడుదల**
- **దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి**
- **బెంగాల్‌లో బటన్ నొక్కిన ప్రధాని మోదీ**

**కోల్‌కతా (జర్నలిస్ట్ ఫైల్) :** దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం నిధులు విడుదలయ్యాయి. బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం కిసాన్ 23వ విడత కింద మొత్తం రూ. 18,880 కోట్లను ఒకేసారి విడుదల చేశారు.

మిగతా 2లో...

## రెండేళ్ల పాలనకు ప్రోగ్రెస్ రిపోర్ట్

- **ప్రజా ప్రభుత్వ విజయాలపై 10 నివేదికలు**
- **సోమవారం నుంచి విడుదల**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై 'ప్రోగెస్ రిపోర్ట్ 2024-26' పేరుతో విడుదల చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేత పత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతో పాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో 'డెవలప్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో 'గుడ్ గవర్నెన్స్' ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం,

- 2లో...

## ప్రశాంతంగా నీట్ రీటెస్ట్

- **5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**
- **22 లక్షల మంది అభ్యర్థులు హాజరు**



**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** నీట్ యుజి 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్షను రద్దు చేసి, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు నీట్ రీ టెస్టు జరిగింది. వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్‌టిఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్‌టిఏ అధికారులు తెలిపారు. 51,311 జామర్‌లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని నియమించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్‌టిఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు.

**బుర్ఖా ధరించారని అనుమతి నిరాకరణ :** రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో బురఖా ధరించిన ఒక అభ్యర్థిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. బేవార్ నుంచి వచ్చిన బాధిత అభ్యర్థి కుల్సుమ్ బానో మాట్లాడుతూ తాను మే 3న జరిగిన పరీక్షకు కూడా బురఖా, దుపట్టా ధరించి హాజరయ్యానని, ఇప్పుడు లోనికి అనుమతించ లేదని చెప్పారు. ఎన్‌టిఏ అనుమతి ఇచ్చినప్పుడు, తనను ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు.

మిగతా 2లో...

## సముద్రంలో ఏమైంది?



- **వేలాది చేపల మృతితో మత్స్యకారుల్లో ఆందోళన**
- **నివేదిక ఇవ్వాలని అధికారులకు పవన్ ఆదేశం**


**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అనకాపల్లి జిల్లా బోయపాడు తీర ప్రాంతంలో చేపల మృతి కలకలం రేగింది. సముద్రంలో వేలాదిగా చేపలు మృతి చెంది ఒడ్డుకు చేరుకున్నారు. దీంతో స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జీవనాదారమైన చేపలు టన్నుల కొద్ది చనిపోవడంతో లబోదిబోమంటున్నారు.

మిగతా 2లో...

## క్యాన్సర్ బాధితుల పాలిట ఆశాకిరణం.. బసవతారకం

- **పేదలకు అందుబాటులో ఖరీదైన క్యాన్సర్ చికిత్స**
- **25 ఏళ్లలో 650 పడకల సమగ్ర క్యాన్సర్ ఆస్పత్రిగా ఎదుగుదల**
- **ఏడాదికి 3 లక్షల అవుట్‌పేషెంట్లు, 90 వేల ఇన్‌పేషెంట్లకు సేవలు**
- **నేడు హైదరాబాద్‌లో రజతోత్సవ వేడుకలు**

మిగతా 2లో...



## సాయికృష్ణ కేసుకు సిట్



- **అదృశ్యం వెనుక పోలీసుల హస్తం ఆరోపణలపై ప్రభుత్వం కీలక నిర్ణయం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదృశ్యం వెనుక పోలీసుల హస్తం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సీరియస్ అయింది. విచారణ చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. మరోవైపు ఈ కేసులో సస్పెండ్ అయిన కృష్ణలంక మాజీ సీఐ నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆయనను ఎప్పుడైనా

మిగతా 2లో...

## రికార్డు స్థాయి ప్రతిభ



- **వరుసగా రెండో ఏడాది జాతీయ అవార్డు**
- **వేగవంతమైన, పారదర్శక వెరిఫికేషన్**
- **ప్రజా అనుకూల సేవలకు గుర్తింపు**
- **న్యూఢిల్లీలో పురస్కార ప్రదానం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్-2026 సందర్భంగా, 2026 జూన్ 19న న్యూఢిల్లీ లోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" ప్రదానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ ఎ. రమాదేవి, ఐపీఎస్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు.

మిగతా 2లో...

## గ్యాస్ లీక్.. ఏడుగురి బలి

- **అమ్మోనియా లీక్‌తో ఏడుగురు మహిళల మృతి**
- **తొమ్మిదిమంది పరిస్థితి విషమం**



**చెన్నై (జర్నలిస్ట్ ఫైల్) :** తమిళనాడులోని సీఫుడ్ ఫ్యాక్టరీలో ఘోరం జరిగింది. తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ సీఫుడ్ ఎగుమతి యూనిట్‌లో ఆదివారం అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మరో తొమ్మిదిమంది పరిస్థితి విషమంగా ఉంది.

మిగతా 2లో...

## ప్రపంచ రికార్డులో యోగాంధ్ర!

- **1.07 కోట్ల రిజిస్ట్రేషన్లతో సరికొత్త చరిత్ర**
- **లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం**
- **సీఎం చంద్రబాబుకు రికార్డు ధ్రువీకరణ పత్రం**



2లో

# ఇంటింటికీ యోగా.. గ్రామ గ్రామాన మందిరాలు!



(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం. 1.33 లక్షల సెంటర్లల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేస్తున్నారు. ఇంటింటికి యోగా చేరాలి... ప్రజారోగ్యం బాగుండాలి.. ఇదే ప్రభుత్వ లక్ష్యం. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తాం. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తాం. స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తాం. యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాం. జంక్ ఫుడ్ వద్దు.. ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా పెడదాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం... రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరి చేరదు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం. సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం... సంజీవనిలో యోగాను చేరుస్తాం. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. నేను 30 ఏళ్ల నుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను.. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడం వల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. టెక్నాలజీకి ఆధ్యాత్మికతత తోడైతే అన్ స్టాపబుల్. నేటి తరం టెక్నాలజీని అడాప్ట్ చేసుకున్నట్టే... యోగాను.. ఆధ్యాత్మికతను అడాప్ట్ చేసుకోవాలి."అని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షల మంది శిక్షకులు యోగాలో పాల్గొన్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కాయి...వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, శ్రీనివాస వర్మ, యోగా–నేచురోపతి సలహాదారు మంతెన సత్యనారాయణరాజు, మంత్రి సత్యకుమార్ యాదవ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, సవిత పాల్గొన్నారు.

# రికార్డు స్థాయి ప్రతిభ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా అనుకూలంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కనబరిచిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించింది.

గత ఏడాది కూడా ఇదే పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్, వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. ఇది రాష్ట్ర పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది నిబద్ధత, వృత్తి నైపుణ్యం, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది.

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సేవల్లో భాగస్వాములైన ప్రతి అధికారి, సిబ్బంది కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత వేగవంతమైన, సాంకేతికత ఆధారిత మరియు నాణ్యమైన సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# రైతులకు మోదీ భరోసా!

(మొదటి పేజీ తరువాయి)

2019లో ప్రారంభమైన ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) కింద ఏటా మూడు దఫాలుగా రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 6,000 కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. 23వ విడతలో బెంగాల్‌లో 45.35 లక్షలకు పైగా రైతులకు రూ. 907 కోట్లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తాజా నిధులను కలుపుకొని బెంగాల్‌కు ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 15,000 కోట్లు అందజేసినట్లు పేర్కొంది.

# సముద్రంలో ఏమైంది?

(మొదటి పేజీ తరువాయి)

**ఘటనపై పవన్ ఆరా :** అయితే ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలిసింది. దీంతో ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం విచారణ చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. చేపల మృతి కారణాలు తెలుసుకోవాలని, విచారణ అనంతరం నివేదిక ఇవ్వాలని సూచించారు. అలాగే నిపుణులతో అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మెరైన్ సైంటిస్టులు, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నివేదికలు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ల్యాబ్‌కు చేపల శాంపిల్స్ :** దీంతో రంగంలోకి దిగిన అధికారులు చేపల మృతి ప్రాంతాన్ని పరిశీలించారు. నీటి నమూనాలు, మృతి చెందిన చేపల శాంపిల్స్ సేకరించారు. అనంతరం పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు.

# రెండేళ్ల పాలనకు ప్రోగ్రెస్ రిపోర్ట్

(మొదటి పేజీ తరువాయి)

పీ4 వంటి వాటితో 'వెల్ఫేర్ – ఎంపవర్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు. వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుల పాలిట ఆశాకిరణం.. బసవతారకం

**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్) :** క్యాన్సర్ చికిత్సను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రారంభమైన బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న వారి జీవితాలు మధ్యలోనే ముగిసిపోకూడదన్న ఆలోచనతో బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో రూపుదిద్దుకుంది ఈ సంస్థ. ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్య సేవలను తక్కువ ఖర్చుతో, లాభాపేక్ష లేకుండా అందించాలన్న లక్ష్యంతో దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 1988లో ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. వైద్య రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పాటుకు పునాదులు పడగా, 2000 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేతుల మీదుగా 100 పడకలతో ఆస్పత్రి ప్రారంభమైంది. అనంతరం సేవల విస్తరణకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా ఎదిగింది.

**పేదల ఆస్పత్రి బసవ తారకం :** గత పాతికేళ్లుగా సేవాభావం, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తూ బసవతారకం ఆస్పత్రి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది రోగులు బసవ తారకం ఆస్పత్రికి వచ్చి చికిత్స



పొందుతున్నారు. ప్రస్తుతం ప్రతేడాది 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లు, సుమారు 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు ఆస్పత్రి సేవలందిస్తోంది. ఇప్పటివరకు 8 వేలకు పైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు నిర్వహించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆస్పత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతం మందికి పైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. తక్కువ వ్యయంతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడం వల్ల పేదల ఆస్పత్రిగా బసవతారకం పేరు పొందింది. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్––పీఎం జే(గ్రా)వీ–జీఁ)తో పాటు ఇతర ప్రభుత్వ ఆరోగ్య పథకాల పరిధిలోని లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది. అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో ఆస్పత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. ప్రస్తుతం సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలతో పాటు రేడియాలజీ, పాథాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, మెడికల్ ఫిజిక్స్, పరిశోధన మరియు అభివృద్ధి విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులు సేవలందిస్తున్నారు. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సుమారు 250 మంది వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తున్నారు.

**స్క్రీనింగ్ బస్ ద్వారా గ్రామాల్లో క్యాన్సర్ బాధితులకు సేవలు :** తల, మెడ, రొమ్ము, సర్వికల్, ప్రొస్టేట్ క్యాన్సర్లతో పాటు వివిధ అవయవాలకు సంబంధించిన క్యాన్సర్లకు సమగ్ర చికిత్సలను ఈ ఆస్పత్రిలో అందిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నొప్పి నివారణ, సంపూర్ణ సంరక్షణకు సేవలు అందించే ప్రత్యేక పాలియేటివ్ కేర్ యూనిట్‌ను ఆస్పత్రి నిర్వహిస్తోంది. చికిత్సతో పాటు బాధితులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే చర్యలను చేపడుతోంది. క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు, విస్తృత స్థాయి స్క్రీనింగ్ కార్యక్రమాలు జాతీయ ప్రాధాన్యతగా మారాలన్న లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను ఆస్పత్రి నిర్వహిస్తోంది. డిజిటల్ మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే సదుపాయాలు కలిగిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా వైద్య సేవలను ఆస్పత్రికే పరిమితం చేయకుండా గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల వద్దకే తీసుకెళ్తోంది. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వైద్య సేవలతో పాటు మానవత్వం, కరుణ, సేవాభావాన్ని మేళవిస్తూ క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్న బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, సేవా దృక్పథంతో కూడిన వైద్య రంగ సంస్థగా గుర్తింపు పొందింది. దాతృత్వం, వైద్య నిపుణుల ప్రతిభ, సమాజం వైపు నుంచి లభించే మద్దతు, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్‌పై సమర్థవంతమైన పోరాటం చేయవచ్చని ఈ సంస్థ తన 25 ఏళ్ల ప్రస్థానంతో చాటిచెప్పింది. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవలను అందించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించేలా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవాలను నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ సతీమణి బసవతారకం చివరి కోరిక మేరకు బసవ తారకం ఆస్పత్రిని నందమూరి తారక రామారావు మొదలు పెట్టగా... ఆయన వారసుడు.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆస్పత్రి నిర్వహణను పవిత్ర యజ్ఞంగా భావిస్తున్నారు. ఆస్పత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా బాలకృష్ణ ఆధ్వర్యంలో బసవతారకం ఆస్పత్రి పేదలకు మరిన్ని అత్యాధునిక సేవలను అందిస్తోంది. క్యాన్సర్ బాధితులకు అత్యాధునిక వైద్య సేవలను మానవత్వం, సేవాభావంతో అందిస్తూ దేశంలోనే గుర్తింపు పొందిన ఈ వైద్యసంస్థ రజతోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో నిర్వహించనున్నారు. నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు, ఆస్పత్రి సేవలతో అనుబంధం కలిగిన అతిథులు హాజరు కానున్నారు.

# ప్రపంచ రికార్డులో యోగాంధ్ర!

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర 2026' సామూహిక ఆరోగ్య, యోగా ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా అపూర్వమైన రీతిలో ప్రజా సమీకరణ, రికార్డు స్థాయి భాగస్వామ్యంతో విజయవంతమైన ఈ మెగా కార్యక్రమం లండన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకుంది. ఈ అంతర్జాతీయ రికార్డుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ – సౌత్ రీజియన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఉల్లాజి ఎలియాజర్ ముఖ్యమంత్రికి అందజేశారు. అవార్డును ఆయుష్ శాఖకు ఇచ్చి.. అభినదిశీచారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. అందరి సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందన్నారు.

**లక్ష్యాన్ని మించిన రిజిస్ట్రేషన్లు :** 'యోగాంధ్ర 2026' ద్వారా రాష్ట్రంలో 1.05 కోట్ల మంది యోగా ఔత్సాహికులను భాగస్వామ్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆ లక్ష్యాన్ని అధిగమించి ఏకంగా 1.07 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకుని కూటమి



ప్రభుత్వం సరికొత్త చరిత్రను సృష్టించింది.

భారీ మానవ వనరుల నెట్‌వర్క్: యోగాను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు 7,745 మంది యోగా మాస్టర్ ట్రైనర్లు, 2.61 లక్షల మంది సాధారణ యోగా ట్రైనర్లు, 511 మంది యోగా గురువులు తమ సేవలను అందిశీచారని ఆయుష్ డైరెక్టర్ రోణశీకి గోపాలకృష్ణ చెప్పారు.

**అపారమైన మౌలిక వసతులు :** రాష్ట్రవ్యాప్తంగా 1,32,183 కేంద్రాలను గుర్తించి, ఒకేసారి 1.45 కోట్ల మంది యోగా సాధన చేసేలా భారీ ఏర్పాట్లు చేశారు.

పర్యాటక రంగం మరియు ప్రత్యేక ప్రదర్శనలు: 26 థీమాటిక్ యోగా ప్రదర్శనల ద్వారా 35,603 మంది, మరియు రాష్ట్రంలోని 55 ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో నిర్వహించిన యోగా ప్రదర్శనలలో 59,458 మంది భాగస్వాములయ్యారు.

**గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు:** విలేజ్/వార్డు సెక్రటేరియట్ స్థాయి (1,20,696 పోటీలు) నుండి మొదలుకొని మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల వరకు బహుళ అంచెల పోటీలను నిర్వహించారు. రాష్ట్ర స్థాయి తుది పోటీలలో 372 మంది ప్రతిభావంతులు పోటీ పడగా, 66 మంది విజేతలుగా నిలిచి రాష్ట్ర యోగా పర్యావరణ వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారని ఆయుష్ డైరెక్టర్ గోపాలకృష్ణ వివరించారు.

# గ్యాస్ లీక్.. ఏడుగురి బలి

(మొదటి పేజీ తరువాయి)

40 మందికి పైగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం పెరియపాళయం సమీపంలోని కన్నిగైపైర్ వద్ద ఉన్న 'సెయింట్ పీటర్స్ పాల్ సీఫుడ్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్'లో ఈ లీకేజీ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో అత్యధికులు మహిళలే. అస్సాం, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన సుమారు 120 మంది వలస కార్మికులు ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుండి అమ్మోనియా లీక్ మొదలై, వేగంగా ప్రాంగణంలోని నివాస ప్రాంతానికి వ్యాపించింది. వారాంతపు సెలవు కావడంతో తమ గదుల్లోనే ఉన్న చాలా మంది కార్మికులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడగా, కొందరికి నోరు, ముక్కు నుండి రక్తం కారడం వంటి సమస్యలు తలెత్తాయి. వారిలో ఏడుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన వెంటనే 67 మంది బాధిత కార్మికులను స్థానిక వైద్య కేంద్రాలకు తరలించినట్లు తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత తెలిపారు. వారిలో 46 మందిని వెల్స్ ఆసుపత్రిలోనూ, 21 మందిని వెంకటేశ్వర ఆసుపత్రిలోనూ చేర్చారు. పరిస్థితి విషమంగా ఉన్న తొమ్మిది మంది రోగులను మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌ల ద్వారా చెన్నైలోని ప్రభుత్వ స్టాన్లీ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 44 మందిలో 43 మంది యువతులు ఉన్నారని పోలీసులు తెలిపారు. 15 నుండి 16 మంది రోగులకు ఇంట్యూబేషన్ (శ్వాసనాళంలో గొట్టం అమర్చడం) చేశామని, 11 మంది వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారని వైద్యులు తెలిపారు. పెరియపాలయం పోలీస్ స్టేషన్, అగ్నిమాపక, రెస్క్యూ సర్వీసెస్, రెవెన్యూ శాఖ, ఆరోగ్య శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా యంత్రాంగం అభ్యర్థన మేరకు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) 4వ బెటాలియన్ నుండి 30 మందితో కూడిన రసాయన, జీవ, రేడియోలాజికల్, అణు ప్రతిస్పందన బృందం అరక్కోణం చేరుకుంది. గ్యాస్ లీక్ ప్రభావాన్ని అంచనా వేయడానికి, ఆ ప్రాంతాన్ని భద్రపరచడానికి, సహాయక చర్యలకు తోడ్పడటానికి, గ్యాస్ డిటెక్షన్ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ప్రత్యేక రెస్క్యూ పరికరాలతో ఈ బృందం చేరుకుంది. పెరియపాలయం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

**మంత్రి పరామర్శ :** గ్యాస్ లీకేజీ కారణంగా పెరియపాళయం, నల్లూరు టోల్ ప్లాజా సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చేరిన బాధితులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజిటల్ సర్వీసెస్ శాఖ మంత్రి ఆర్. కుమార్ పరామర్శించారు. జిల్లా పర్యవేక్షణాధికారి, తమిళనాడు ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.పి. కార్తికేయన్, జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఆయనతో పాటు ఉన్నారు.

**విచారణ కమిటీ ఏర్పాటు, 2 లక్షల పరిహారం :** మృతుల కుటుంబాలకు సిఎం సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున పరిహారాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఆదేశించారు. మృతదేహాలను వారి సొంత రాష్ట్రానికి తరలించేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. పారిశ్రామిక భద్రత, ఆరోగ్య డైరెక్టర్, కాలుష్య నియంత్రణ బోర్డు సభ్య కార్యదర్శి, ప్రజారోగ్య అదనపు డైరెక్టర్‌తో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 24 గంటల్లో మధ్యంతర నివేదిక, మూడు రోజుల్లో తుది నివేదిక సమర్పించాలని కమిటీని కోరారు.

# సాయికృష్ణ కేసుకు సిట్

(మొదటి పేజీ తరువాయి)

అరెస్ట్ చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

**సీఐ నాగరాజు ఇంటి వద్ద భారీ భద్రత :** సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సస్పెన్షన్‌కు గురైన సీఐ నాగరాజును పోలీసులు టార్గెట్ చేశారు. ఇవాళ ఉదయం నుంచే సింగ్ నగర్‌లోని ఆయన నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను విచారిస్తున్నారు. నాగరాజు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇప్పటికే పలు ప్రాంతాల నుంచి సీసీటీవీ ఫుటేజీలు సేకరించారు. కీలక వ్యక్తుల నుంచి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేశారు. ఆధారాల విశ్లేషణ పూర్తయిన తర్వాత నాగరాజును అరెస్ట్ చేస్తారని సమాచారం.

**సిట్ ఎందుకు? :** కృష్ణలంక పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన నాగరాజుపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. సాయికృష్ణను అక్రమంగా నిర్బంధించడం, కస్టడీ సమయంలో హింసించడం, హత్య చేయడం, ఆధారాలను మాయం చేయడం వంటి ఆరోపణలపై కేసులు నమోదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్నది పోలీసు అధికారే కావడంతో ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేసింది. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులైతే విచారణ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చని డీజీపీ భావించారు. అందుకే బయటి జిల్లాల అధికారులతో సిట్ వేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సీఎస్ సాయి ప్రసాద్ ఈ ప్రతిపాదనను ఆమోదించి ఉత్తర్వులు జారీ చేశారు. అనుభవజ్ఞులైన ఐపీఎస్ అధికారులతో ప్రభుత్వం ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి పూర్తి అధికారాలు కట్టబెట్టింది. సిట్ చీఫ్‌గా ఎం. రవి ప్రకాష్(ఐజీపీ – లా అండ్ ఆర్డర్)ను నియమించారు. సభ్యులుగా అద్నాన్ నయీమ్ ఆస్మీ (పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ), అమిత్ బర్దర్ (అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ), ఎల్. సుధాకర్ (బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ)గా ఉన్నారు. సిట్‌కు అవసరమైన అదనపు సిబ్బంది, టెక్నికల్ సపోర్ట్, ఫోరెన్సిక్ సాయం కోరుకునే పూర్తి స్వేచ్ఛను ప్రభుత్వం ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని శాఖలు సిట్‌కు కచ్చితంగా సహకరించాలని ఆదేశించింది.

**రంగంలోకి 'ఈ-సాక్ష్య' టూల్ :** కృష్ణలంక స్టేషన్ సిబ్బందిని, టాస్క్‌ఫోర్స్ అధికారులను గత రెండు రోజుల నుంచి దర్యాప్తు బృందాలు విచారిస్తున్నాయి. ఏసీపీ దైవప్రసాద్ నేతృత్వంలోని టీమ్ పలువురి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఇందులో ఎలాంటి ట్యాంపరింగ్ జరగకుండా జాగ్రత్తలు పడుతున్నారు. కేంద్ర హోంశాఖ రూపొందించిన 'ఈ–సాక్ష్య' అనే ప్రత్యేక టూల్ ద్వారా విచారణ చేస్తున్నారు. వాంగ్మూలాలను వీడియో రికార్డు చేస్తూ సాక్ష్యాలను భద్రపరుస్తున్నారు.


**దహనవాటికలో ఏం జరిగింది? :** సాయికృష్ణను పోలీసులే చంపారని, శ్మశానవాటికలో అనాథ శవంగా దహనం చేశారని అతని తల్లి ఆరోపణలు చేసింది. దీంతో విచారణ అటువైపు మళ్లింది. పటమట సీఐ పావన్ కిశోర్ శనివారం ఉదయం కృష్ణలంకలోని 'స్వర్గపురి' విద్యుత్ దహనవాటికకు వెళ్లారు. కంప్యూటర్లు, రికార్డుల పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి ఆపరేటర్ బాషా, కాటికాపరి శివ మొబైల్ ఫోన్లను సీజ్ చేసి విచారణకు తీసుకెళ్లారు. మే 23 నుంచి 26 వరకు జరిగిన అనాథ శవాల దహనాల రికార్డులను తీసుకున్నారు. మే 23 రాత్రి 8 గంటల సమయంలో రెండు అనాథ మృతదేహాలను పోలీసులు అక్కడికి తెచ్చినట్లు సిబ్బంది చెప్పారు. ఒకటి బస్టాండు వద్ద, మరొకటి కాళికామాత గుడి ఎదుట దొరికాయని పోలీసులు చెప్పారట. మొదట దహనం చేయడానికి నిరాకరించిన సిబ్బంది, ఆ తర్వాత శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిఫార్సుతో వాటిని ఫ్రీజర్‌లో ఉంచి 24న మధ్యాహ్నం దహనం చేసినట్లు వెల్లడించారు.

# చిట్టూరి హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిట్యూర్, యోగా డే, ఫాదర్స్ డే వేడుకలు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** ఎస్.కె.పి.వి.వి ఇన్స్టిట్యూషన్స్ 1907కు చెందిన ప్రముఖ విద్యాసంస్థ చిట్టూరి హైస్కూల్, విజయవాడలో నిర్వహించిన మూడు ప్రధాన కార్యక్రమాలకు ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, ఏపీ జేఏసీ ఛైర్మన్ అలపర్తి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

హైస్కూల్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెలెబ్రేషన్స్, అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు, ఫాదర్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థి




దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులు ప్రతిరోజూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫాదర్స్ డే సందర్భంగా తెలిపారు.

చిట్టూరి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభను, పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని విద్యాసాగర్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వయంసేవక్ బ్రహ్మానంద రావు మృతి పట్ల బీజేపీ అధ్యక్షుడు మాధవ్ దిగ్భ్రాంతి



**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చిరకాల స్వయంసేవక్, భారతీయ మజ్దూర్ సంఘ్ సీనియర్ నాయకుడు వడ్లమూడి బ్రహ్మానంద రావు మృతి పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలోని రామ్‌నగర్ కేర్ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం బ్రహ్మానంద రావు తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధ కలిగిందన్నారు. దేశభక్తి, సేవా తత్వం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని తెలిపారు. సంఘ్ కార్యక్షేత్రంలోనూ, కార్మిక ఉద్యమంలోనూ బ్రహ్మానంద రావు అందించిన సేవలు చిరస్మరణీయమని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఆయన లేని లోటు భర్తీ చేయలేనిదని, సమాజ సేవకు ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని అన్నారు. బ్రహ్మానంద రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా నీట్ రీటెస్ట్



(మొదటి పేజీ తరువాయి)

చివరికి ఆమెను కేంద్రంలోకి అనుమతించారని ఎన్టీఏ తరువాత స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఒక పరీక్ష కేంద్రం వద్ద ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను లోపలికి అనుమతించలేదు. పరీక్షా కేంద్రానికి వస్తుండగా ప్రమాదం జరిగిందని, ప్రాథమిక చికిత్స అనంతరం రావడం ఆలస్యం కావడంతో తన మేనల్లుడిని అనుమతించలేదని అమీర్ ఖాద్రీ చెప్పారు.

**కోల్‌కతాలో వర్షాలతో ఇక్కట్లు :** కోల్‌కతా, దాని పరిసర ప్రాంతాలను శనివారం రాత్రి నుంచి భారీ వర్షాలు ముంచెత్తాయి. పలుచోట్ల రహదారులు జలమయమై, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో నీట్ అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు రావడానికి ఇబ్బందిపడ్డారు. మహారాష్ట్రలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ బృహన్ ముంబయి ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ (బెస్ట్) సంస్థ ఉద్యోగులు చేపట్టిన సమ్మె కారణంగా విద్యార్థులు, ఇతరులు ఆదివారం కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# టీబీ నిర్మూలనకు సమాజ భాగస్వామ్యం కీలకం




- నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో పోషకాహార కిట్లు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**రాజమహేంద్రవరం (జర్నలిస్ట్ ఫైల్):** క్షయవ్యాధి నిర్మూలనలో సమాజ భాగస్వామ్యం ఎంతో కీలకమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపడుతున్న నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మొల్లేటి రామోహన్ దత్తత తీసుకున్న క్షయవ్యాధి బాధితులకు మంత్రి పోషకాహార కిట్లను అందజేశారు. క్షయవ్యాధి బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రజాప్రతినిధులు, సామాజిక సేవా సంస్థలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి 10 మంది క్షయవ్యాధి బాధితులను దత్తత తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయనను అభినందించారు. మరింత మంది ప్రజాప్రతినిధులు ఇదే స్ఫూర్తితో నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.
2030 నాటికి దేశం నుంచి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# ఈ నెల 23 నుంచి ఆర్టీసీ జేఏసీ ప్రత్యక్ష ఆందోళనలు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంస్థ పరిరక్షణ లక్ష్యంగా ఈ నెల 23 నుంచి ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించింది. ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించినట్లు జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఉద్యమ సన్నాహక సదస్సులకు ఉద్యోగుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు.
ఈ నెల 23, 24 తేదీల్లో అన్ని డిపోలు, యూనిట్ల వద్ద ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసనలు చేపడతారని తెలిపారు. 28న విజయవాడలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.
ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టే ఉద్యమానికి అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ఇవ్వాలని జేఏసీ నాయకులు కోరారు.

# మాస్టర్ మైండ్స్ లిటిల్ మాస్టర్స్ ప్లే స్కూల్‌లో ముందస్తు యోగా డే వేడుకలు



**కడప (జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప ఎన్జీవో కాలనీలోని ద మాస్టర్ మైండ్స్ స్కూల్‌కు చెందిన లిటిల్ మాస్టర్స్ ప్లే స్కూల్‌లో ముందస్తు యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ యోగాసనాలను నేర్పించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా అభ్యాసంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల సెంటర్ హెడ్ రాయ స్వర్ణలత మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పిల్లలకు యోగాభ్యాసం అలవాటు చేయడం వల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్త ప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థలు బలోపేతం అవుతాయని చెప్పారు.
అలాగే పిల్లల్లో నిద్రలేమి సమస్యలను తగ్గించడంలో కూడా యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహరి, ఆశా జ్యోతి, స్వరూప, శృతి తదితరులు పాల్గొన్నారు.


# స్మశాన వాటిక కార్మికుడు మునేసుకు సత్కారం



**కొడాలి (జర్నలిస్ట్ ఫైల్):** మనిషి శరీరానికి ఆఖరి వీడ్కోలు పలుకుతూ చివరి ఘట్టాన్ని అత్యంత బాధ్యతయుతంగా నిర్వహించే స్మశాన వాటిక కార్మికులు అభినందనీయులని ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ తండ్రుల దినోత్సవం సందర్భంగా కొడాలిలో స్మశాన వాటిక కార్మికుడిగా పని చేస్తున్న కొడాలి మునేసు ను సురేష్ బాబు కలసి ఆయన్ని సత్కరించారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ వెళ్ళటానికి ఇష్టపడని అపవిత్రంగా భావించే స్మశానంలో కార్మికుడిగా ముప్పై సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తూ రెండువేలకు పైగా శవాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన మునేసు ప్రశంసనీయుడన్నారు. మునేసు సేవలు గ్రామానికి అత్యంత విలువైనవి అని తెలిపారు. మరణం తర్వాత కూడా మనిషికి గౌరవం దక్కాలంటే అది స్మశాన వాటిక కార్మికుల వల్లే సాధ్యం అవుతుందన్నారు. కుల,మత పేద,ధనిక బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ శాంతియుత వీడ్కోలు అందిస్తున్న కాటికాపరులు సమాజంలో ప్రత్యేకమైన సేవకులని అన్నారు. కాటికాపరులకు సరైన గుర్తింపు,ఆర్థిక భద్రత, వసతులు కల్పించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాజం వారిని చూసే దృష్టి కోణంలో మార్పు రావాలని ఆకాంక్షించారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి వనంగా మారింది: ఎమ్మెల్సీ ఆలపాటి


- సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం: మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తెనాలి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభలో వారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. తెనాలి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ గుంటూరు, విజయవాడకు దీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు.
ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చిన ఘనత వైసీపీ పాలకులదేనని విమర్శించారు. ప్రజలను వేధించడం, దోపిడీలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు.
తెనాలిలో ఇళ్ల స్థలాల సేకరణలో 567 ఎకరాలకు సంబంధించి భారీ అవకతవకలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని మంత్రి మనోహర్‌ను కోరారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, పీ4 వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని ఆలపాటి తెలిపారు.
కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు నాయకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించారు.

# కాపు సమాజాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకోవాలని చూస్తే సహించేది లేదు

- మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం (జర్నలిస్ట్ ఫైల్) :** వైసీపీ కాపు నేతలు నిర్వహించిన సమావేశం ఆత్మీయ సమావేశం కాదని, రాజకీయ భవిష్యత్తుపై భయంతో నిర్వహించిన ఆత్మావలోకన సమావేశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. రాజమహేంద్రవరంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో స్పందించారు.
జగన్ రెడ్డి పాలనలో కాపు కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, కాపు సమాజానికి అన్యాయం చేశారని మంత్రి ఆరోపించారు. పదవులు పోయిన తర్వాత, ప్రజలు తిరస్కరించిన తర్వాత వైసీపీ నేతలు సమావేశాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ చేతిలో ఓటమి తర్వాత వంగా గీత అసహనంతో కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.
జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఎక్కడి నుంచైనా పోటీ చేసే స్వేచ్ఛ ఉందని, పిఠాపురం అభివృద్ధిపై ఉన్న నమ్మకంతోనే అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారని మంత్రి తెలిపారు. జగన్ రెడ్డికి దమ్ముంటే పులివెందుల నియోజకవర్గం దాటి పోటీ చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.
గతంలో టీడీపీ–జనసేన ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా విదేశీ విద్యకు నిధులు అందించి యువతకు అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో కాపు కార్పొరేషన్ నిధులు నిలిపివేయడం, సంక్షేమ కార్యక్రమాలను పక్కన పెట్టడం జరిగిందని ఆరోపించారు.
విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ ఘటనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు. విచారణను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
సామాన్య కార్యకర్త కొట్టె సాయిపై గతంలో దాడి జరిగినప్పుడు పవన్ కళ్యాణ్ అండగా నిలిచారని, ప్రస్తుతం ఆయనకు బాధ్యతలు అప్పగించడం కార్యకర్తలకు ఇచ్చిన గౌరవానికి నిదర్శనమని అన్నారు. దేశం, సమాజం బాగుండాలనే పవన్ కళ్యాణ్ ఆలోచనలను కుల రాజకీయాల కోసం వక్రీకరించవద్దని సూచించారు.
కాపు సమాజాన్ని స్వార్థ రాజకీయాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందుండే వ్యక్తులను గౌరవించడం అందరి బాధ్యత

- ఏటుకూరు జెడ్పీ హైస్కూల్‌లో షెడ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని
- 250 మందికి పైగా విద్యార్థులకు యోగా మ్యాట్స్, టీ-షర్టుల పంపిణీ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** సమాజానికి సేవ చేసే వ్యక్తులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఏటుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో రూ. 9 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా 250 మందికి పైగా విద్యార్థులకు యోగా మ్యాట్స్, యోగా టీ–షర్టులను పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవా దృక్పథం కలిగిన తులసి రామచంద్ర ప్రభు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. సంపదను సంపాదించడం గొప్ప విషయమే అయినప్పటికీ, దానిని సమాజానికి తిరిగి అందించాలనే ఆలోచన మరింత గొప్పదని పెమ్మసాని పేర్కొన్నారు.
తులసి రామచంద్ర ప్రభు విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో అందిస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల కోసం షెడ్ నిర్మించడం, యోగా సామగ్రి అందించడం వంటి కార్యక్రమాలు అభినందనీయమన్నారు.
ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన 22–ఏ భూముల సమస్యలు, చెరువుల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల అవసరాలపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పెమ్మసాని తెలిపారు. కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన జిల్లా నాయకులు గాదె వెంకటేశ్వరరావు, దేగల ప్రభాకర్, వడ్రానం హరిబాబు, కొర్రపాటి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యుద్ధ నౌకలను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ




**కోల్‌కతా (జర్నలిస్ట్ ఫైల్) :** ఆత్మ నిర్భర భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు యుద్ధ నౌకలను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ యుద్ధ నౌకలు.. ఐఎన్ఎస్ దూనగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్‌లను నౌకదళానికి ఆయన అప్పగించారు. ఈ నౌకల ప్రవేశాన్ని వీక్షించే అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు. భారత నౌకదళంతోపాటు వాటి అభివృద్ధిలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలతో ముంచెత్తారు.
ఈ నౌకల నిర్మాణంలో దాదాపు 200 ఎంఎస్ఎంఈ తోడ్పాటును అందించాయని ప్రధాని మోదీ వివరించారు. ఈ ప్రక్రియలో చాలామందికి ఉద్యోగ కల్పన జరిగిందని అన్నారు. ఈ నౌకల నిర్మాణం కోసం రూ. 70,000 కోట్ల వ్యయం అయిందని తెలిపారు. భారత్ ఓడరేవులను ఆధునీకరిస్తూనే సముద్ర పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. మరో వైపు సాగరమాల కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని చెప్పారు.
**అతి పెద్ద ఎగుమతిదారుగా భారత్.. :** రక్షణ రంగంలో భారత్ అతిపెద్ద ఎగుమతిదారుగా కొనసాగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 తర్వాత ఈ రంగంలో ఎగుమతులు రూ. 40 వేల కోట్ల నుంచి రూ. 1.80 లక్షల కోట్లకు పెరిగిందని గణాంకాలతో సహా వివరించారు. ఈ మూడు యుద్ధ నౌకలను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ నిర్మించిందని చెప్పారు. ఆత్మ నిర్భర భారత్ కింద రక్షణ తయారీ రంగంలో భారత్ సాధిస్తున్న స్వావలంభనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. సముద్ర రంగాల్లో దాని వ్యూహాత్మక పరిధిని విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ప్రధాని మోదీ తెలిపారు.
**ఐఎన్ఎస్ సంశోధక్ :** ఇది అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. సముద్ర శాస్త్ర సమాచారానికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని ఈ నౌక అందిస్తుంది. ఇది సముద్రం అడుగు భాగాన్ని మ్యాప్ చేస్తుంది. హైడ్రోగ్రాఫిక్ అంచనాలను నిర్వహిస్తుంది. సురక్షితమైన నావిగేషన్ మార్గాలను ఈ నౌక గుర్తిస్తుంది.
**ఐఎన్ఎస్ అగ్రయ్ :** ఇది తీర ప్రాంతంతోపాటు సముద్ర జలాల్లో సంచరించే శత్రు జలాంతర్గాములను గుర్తిస్తుంది. అలాగే వాటిని నిర్వీర్యం చేయడానికి రూపొందించిన యుద్ధ నౌక. ఇందులో అధునాతన సోనార్ వ్యవస్థ, జలాంతర్గామి వ్యతిరేక రాకెట్లు, టార్పెడోలతోపాటు 30 ఎంఎం నావికా ఫిరంగిలు ఉన్నాయి. ఈ నౌకకు మందుపాతరలు అమర్చే సామర్థ్యం కూడా ఉంది. ఈ నౌక ద్వారా భారత తీర ప్రాంత భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.
**ఐఎన్ఎస్ దునగిరి :** ఇది ప్రాజెక్ట్ 17ఎ కింద ప్రధాన యుద్ధ నౌక. అధునాతన నీలగిరి తరగతి స్టెల్త్ గైడెడ్ క్షిపణి ఫ్రిగేట్‌లలో ఒకటి. బహుళ ప్రయోజన కార్యకలాపాల కోసం దీనిని రూపొందించారు. దీనిలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థ, బరాక్ 8 మధ్య శ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ, టార్పెడోలు, ఇతర అధునాతన యుద్ధ సాంకేతికలు అమర్చారు. ఈ నౌక.. వాయు రక్షణ, ఉపరితల యుద్ధం, జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించి గల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

# చలమయ్య కాలేజీలో బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



- యోగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది: బీజేపీ నేతలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చలమయ్య కాలేజీలో యోగా కార్యక్రమం నిర్వహించారు. 15వ మండల అధ్యక్షుడు మల్లల లక్ష్మణ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశం అందించిన అపారమైన జ్ఞాన సంపదలో యోగా ఒకటని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ కుల, మత, వర్గ భేదాలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించాలని సూచించారు.
సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో యోగాను ఒక అంశంగా ప్రవేశపెట్టి ఆరోగ్యవంతమైన పౌరులను తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, గంగాధర్, పాలపాటి రవి, మేరీ సరోజినీ, తదితరులు పాల్గొన్నారు. యోగా గురువు రమేష్‌ను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి మధ్యంతర భృతి మంజూరు చేయాలి

- ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం డిమాండ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులు, పెన్షనర్లకు మధ్యంతర భృతి అందిస్తామని, మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర రెడ్డి విమర్శించారు.
ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పీఆర్సీ కమిటీని నియమించి మధ్యంతర భృతిని కనీసం 30 శాతానికి తగ్గకుండా మంజూరు చేయాలని కోరారు.
అలాగే 2024 జూలై 1 నుంచి రావాల్సిన నాలుగు విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలను కూడా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.
మిగిలిపోయిన కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన కోరారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లందరికీ నగదు రహిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధమవుతున్నారని చంద్రశేఖర రెడ్డి తెలిపారు.
ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# యోగామేవ జయతే..

- కళా వైభవానికి యోగా సౌరభం జోడించిన అంబేద్కర్ కళావేదిక
- డా. బీఆర్ అంబేద్కర్ కళావేదికలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- వెయ్యి మందికి పైగా పాల్గొని సామూహిక యోగాసనాలు
- 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగా సాధన
- రాష్ట్రస్థాయి వేడుకల ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన యోగా ఔత్సాహికులు
- ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా సందేశం

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** విజయవాడలోని డా. బీఆర్ అంబేద్కర్ కళావేదిక ఆదివారం యోగా కాంతులతో కళకళలాడింది. కళా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ వేదిక, అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలతో ఆధ్యాత్మికత, ఆరోగ్యం, ప్రశాంతతల సమ్మేళనంగా మారింది. ఉదయపు వెలుగుల నడుమ కళావేదిక ఆవరణలో ఏర్పడిన యోగామయ వాతావరణం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. వెయ్యి మందికి పైగా యోగా ఔత్సాహికులు, విద్యార్థులు, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపై యోగాసనాలు వేయడం ఆహ్లాదకర దృశ్యంగా నిలిచింది. సమన్వయంతో, ఏకాగ్రతతో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమానికి హాజరైన వారిలో నూతన ఉత్సాహాన్ని నింపింది.
ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను కళావేదికలోని భారీ ఎల్ఈడీ తెరల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసి యోగా ఔత్సాహికులు వీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర ఉద్యమంలో భాగస్వాములమనే భావనను ప్రసారం మరింత బలపరిచింది. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన కార్యక్రమాలను నిర్వహించారు. వందలాది మంది ఒకే లయలో యోగా చేయడం ద్వారా కళావేదిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చైతన్యాలకు నిలయంగా మారింది.
యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యతకు మార్గమని యోగా ప్రియులు పేర్కొన్నారు. నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు.
కళా వైభవానికి, యోగా ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతిని అందించాయి.



# బీఎల్‌వోలకు విధులపై శిక్షణ



**రాయికల్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)కు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఓటరు జాబితా సవరణ, నమోదుతో పాటు విధుల నిర్వహణలో పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, నాగార్జున నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధులను నిబంధనల మేరకు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల మైనార్టీ గురుకులంలో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
జగిత్యాల జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు)లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన సీట్ల భర్తీ కోసం మైనార్టీ, నాన్ మైనార్టీ విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఐదో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన మైనార్టీ, నాన్ మైనార్టీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. విద్యార్థినుల విద్యాభివృద్ధికి గురుకుల విద్యాసంస్థలు అందిస్తున్న నాణ్యమైన విద్య, వసతి, ఇతర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

# యోగతో మానసిక ప్రశాంతత:సర్పంచ్ కావేరి







**నార్నూర్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
క్రమం తప్పకుండ యోగ చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్పంచ్ కావేరి అన్నారు. రేపు జరుపుకోనున్న ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరికి యోగ అవసరమని అన్నారు. యోగాను రోజు వారి ప్రణాళికలో భాగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, సీడీపీఓ శారద, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ జ్యోష్ణ, యోగ మాస్టర్ మల్లేష్, సరస్వతి,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# రైతు బంధు నిధులు ఒకే దఫాలో విడుదల చేయాలి
## బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్




**నార్నూర్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే రైతుల ఖాతాలలో రైతు బందు నిధులు జమచేయాలన్నారు సిద్ధిపేట జిల్లాలో ముఖ్యమంత్రి సభా పెట్టి యాసంగి రైతుబంధు కూడా రెండు ఎకరాల వరకే ఇచ్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు ఎన్నికలో చెప్పిన ప్రకారం ఎకరానికి 1500వేల రూపాయలు రైతు బందు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని మండిపడ్డారు అలాగే రైతు బందు నిధులు ప్రతి ఎకరానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు భిక్కు రాథోడ్ వారితోపాటు బిజెపి నాయకులు దేవిదాస్ రాజు శ్రీకాంత్ రాజబాబు రవి ప్రతాప్ క్రిష్ణ దత్త దిగంబర్ కార్యకర్తలు ఉన్నారు

# చౌటుప్పల్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు
## ప్రభుత్వానికి బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు




**చౌటుప్పల్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
చౌటుప్పల్ జూరిస్డిక్షన్ పరిధిలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయడానికి సంబంధించి ప్రభుత్వం జి.ఓ. నెం.44 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేస్తూ, చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి మక్కా నరసింహ, లైబ్రరీ సెక్రటరీ దేశగాని శ్రీశైలం, డైరెక్టర్లు నకరికంటి జ్యోతి, ఎం.డి. ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు బిక్షపతి, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు ద్వారా చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు న్యాయ వ్యవహారాల్లో వేగవంతమైన సేవలు అందడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం ..

– ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
– యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు, వ్యవసాయ అధికారులు, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.



**పెద్దపల్లి , జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
యూరియా సరఫరాలో యాప్ ఆధారిత విధానాన్ని అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి తో కలిసి యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత ఖరీఫ్ సీజన్‌లో అధికారులు, డీలర్లు, రైతుల సహకారంతో జిల్లాలో యూరియా సమస్య తలెత్తలేదని, అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో యూరియా కొరతకు అవకాశం లేదని, అంతర్గత సరఫరా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారానే యూరియా విక్రయాలు జరగాలని, మండలాల వారీగా అవసరమైన నిల్వలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజూ బుకింగ్‌లను పర్యవేక్షించాలని తెలిపారు. రైతులకు అవసరానికి మించి యూరియా అందకుండా, ఎవరూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.యాప్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తిన వెంటనే 8 నుంచి 10 గంటల్లో పరిష్కరించాలని, జిల్లాలో ఆందోళనతో అధిక కొనుగోళ్లు జరగకుండా అధికారులు, డీలర్లు రైతులతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. గత సీజన్‌లో అక్రమాలకు పాల్పడిన కొన్ని దుకాణాలపై చర్యలు తీసుకున్నామని, ఈసారి ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా కేవలం యాప్, ఈ-పాస్ విధానంలోనే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలు, అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం

**సైబరాబాద్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రతే ధ్యేయంగా ఆకతాయిలు, అక్రమ రవాణాదారులపై ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఉక్కుపాదం మోపుతోంది. ఈ వారం రోజుల వ్యవధిలో ఏహెచ్‌టీయు పోలీసులు మూడు పీటా కేసుల్లో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి ముగ్గురు బాధితులను, జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద నమోదైన మరో కేసులో ముగ్గురు నిందితులను పట్టుకుని నలుగురు బాలురను రక్షించారు. మరోవైపు షీ టీమ్స్ బృందాలు 133 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తున్న 32 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోగా, అందులో 29 మందిపై కేసులు నమోదు చేసి మిగతా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి వివిధ రూపాల్లో 16 ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు, కుటుంబ కలహాలతో ఇబ్బంది పడుతున్న 29 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని తిరిగి ఒక్కటి చేశారు. నేరాల నియంత్రణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో 3559 మందికి సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు తదితర అంశాలతో పాటు 100, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించినట్లు సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్



డీసీపీ కె.సృజన ఒక ప్రకటనలో వెల్లడించారు.

# వాట్సాప్‌లోనే విద్యార్థుల సేవలు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం



**– పబ్బు రాజు గౌడ్ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త డిసిసి ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా**

**చౌటుప్పల్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన వివిధ సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ ఆధారిత సేవలను ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు విద్యాశాఖ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లో వాట్సాప్ ద్వారానే హాల్ టికెట్లు, స్కాలర్‌షిప్ వివరాలు, సర్టిఫికెట్లు, రిజల్ట్స్ మరియు మార్కుల మెమోలు, బోనాఫైడ్ సర్టిఫికెట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) వంటి పలు సేవలను సులభంగా పొందే అవకాశం కల్పించారు.ఈ సేవలను పొందేందుకు విద్యార్థులు ప్రత్యేకంగా ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా, వాట్సాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే సేవలను పొందవచ్చు. 18 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులకు కూడా ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు సాంకేతిక సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు."విద్యా సేవలు ఇక మీ వాట్సాప్‌లోనే.. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సులభ సేవలు"

# అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**-రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం..**
**-రూ.30 లక్షలతో తాగునీటి పైప్‌లైన్‌కు శంకుస్థాపన**

**శేరిలింగంపల్లి, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లిలో రూ.35 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, కార్పొరేటర్ మంజుల, మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం లింగంపల్లి, వెంకట్ రెడ్డి కాలనీల్లో పాదయాత్ర చేసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు, ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు త్వరలోనే ఆర్వోబీ ఫ్లైఓవర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.





అలాగే గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న మంజీర మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఇప్పటికే 18 రిజర్వాయర్లు నిర్మించామని, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై ఉక్కుపాదం వేయాలి
## పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

**చౌటుప్పల్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :**
అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ విద్యాసంస్థ ఒక పాఠశాలకు మాత్రమే అనుమతి తీసుకుని, మరో మూడు పాఠశాలలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తోందని ఆయన ఆరోపించారు. అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించడం, పుస్తకాల విక్రయం చేయడం, అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎంఈఓ గురువయ్య నేతృత్వంలోని బృందం ట్రినిటీ విద్యాసంస్థలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని విభాగాలను గుర్తించి అక్కడ లభించిన పుస్తకాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు బడి ఫీజులు, బుక్ ఫీజులు, బస్సు ఫీజులు, ట్యూషన్ ఫీజులు, డొనేషన్ పేర్లతో తల్లిదండ్రులను



తీవ్రంగా దోచుకుంటున్నాయని విమర్శించారు. బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్లు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత నిబంధనలు పాటించకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను, 2005 ఫీజు నియంత్రణ చట్టాన్ని



ప్రైవేట్ విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదని, పేద ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చి. మనీల్, ఎడ్ల మహాలింగం, నిరంజన్ గౌడ్, మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకులారా ఖబడ్దార్

**జర్నలిస్ట్‌ఫైల్:** గడ్డపోతారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నా యొక్క ముక్కు సూటి ప్రశ్న ఒకటో వార్డులో బోరు వేసేటి రోజు ఒకటో వార్డు కౌన్సిలర్ మాధవి భర్త అయినటువంటి శ్రీనివాస్ నాకు ఫోన్ చేసి బోర్ వేపిస్తున్నాము కొబ్బరికాయ కొడతానికి రండి అని చెప్పడం జరిగింది. ఆరోజు నేను నారబోయిన శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తుకు రాలేదా తెలియదా మర్చిపోయాడ నా ఇంటి ముందల నా బస్తీలో బోరు వేయిస్తున్నప్పుడు నన్ను గౌరవించినప్పుడు నా గౌరవం కారంగా నేను శ్రీనివాస్ ని గౌరవించాలి కదా ఆ రోజు నేను వెళ్లి కొబ్బరికాయ కొట్టడం జరిగింది,నిన్నటి రోజున మేడం ఎలాంటి పొరపాటు లేదు మేడం గత మూడు నాలుగు రోజులు నుండి ఒకటో వార్డు కౌన్సిలర్ మాధవి ని బోర్ మోటర్ ప్రారంభించాలి తీసుకొని రమ్మని మూడు నాలుగు రోజుల నుండి శ్రీనివాస్ కి ఫోన్ చేసి చెప్పినారంట శ్రీనివాస్ మేడం తో చెప్పిన మా మేడం ఇంటి దగ్గర లేదు వేరే దగ్గర ఉంది అని చెప్పడం, లేదా నేను వేరే దగ్గర ఉన్నాను అని చెప్పడంతో, మేడం గారు మూడు నాలుగు రోజులు వెయిట్ చేసి నిన్నటి రోజున ఓపెన్ చేయడం జరిగింది, కౌన్సిలర్ లని అవమానించడం జరిగింది అనడం ఎంతవరకు కరెక్ట్, నేను ఇంటి పక్కన ఉన్నాను కాబట్టి నేను పోయి మేడం ప్రారంభించేది చూసి అందులో నేను పాల్గొన్నాను, కాంగ్రెస్ నాయకులు ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు అని పార్టీ నాయకులకు నా ప్రధాన డిమాండ్ చేస్తున్నా, ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ నాయకులారా నా గురించి బీఆర్ఎస్ అని పేరుపై మాట్లాడే ధైర్యం ఎక్కడిది, ఒకరి పైన ఒక పార్టీ పైన మాట్లాడేటప్పుడు తప్పు ఏంటో ఒప్పింటో తెలుసుకొని వచ్చి ధర్నాలో పాల్గొనాలి మాట్లాడాలి ఏది తెలవకుండా మాకు విలువ పెరుగుతది అని పిచ్చిపిచ్చిగా మాట్లాడితే నాయకులను నేను సహించేది లేదు.

# రాజేంద్రనగర్ సర్కిల్ లో రూ.1.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్-11 పరిధిలోని అత్తాపూర్ (సి-20) డివిజన్లలో రూ.1.45 కోట్ల,రూ.145.55 లక్షలు) అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలను ఆయన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..నియోజకవర్గంలోని ప్రతి గల్లీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపన చేసిన పనుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.హైదర్‌గూడ డివిజన్ -113 పరిధిలోని పనులు మొత్తం వ్యయం రూ.68.45 లక్షలు,సీసీ రోడ్డు నిర్మాణం రూ.19.85 లక్షలు,వార్డు-60 వెంకటేశ్వర ఎన్క్లేవ్,చైతన్య విలాస్ కాలనీ,ఉప్పరపల్లి పరిధిలో హెచ్.నెం.2-1-35 నుండి 2-1-7/2/118 (పిఎన్ఆర్ రెసిడెన్సీ సమీపంలో) వరకు సీసీ రోడ్డు నిర్మాణం.సీసీ ప్యాచ్ వర్క్స్ రూ.29.10 లక్షలు,వార్డు-61 పరిధిలోని జనప్రియ యుటోపియా నుండి గాంధీ విగ్రహం మీదుగా రాధాకృష్ణనగర్ (హెచ్.నెం.3-4-173/3) సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు రోడ్డు ప్యాచ్ పనులు.సీసీ రోడ్డు నిర్మాణం రూ.19.50 లక్షలు, హైదర్‌గూడ విలేజ్ పరిధిలోని పిల్లర్ నెం.135 నుండి ఈశ్వర్ థియేటర్ మీదుగా హెచ్.నెం.6-4-173/3 వరకు సీసీ రోడ్డు నిర్మాణం.అత్తాపూర్ డివిజన్ 112 పరిధిలోని పనులు మొత్తం వ్యయం రూ.77.10 లక్షలు,సీసీ రోడ్డు నిర్మాణం రూ.18.55 లక్షలు, వార్డు-61 అత్తాపూర్ పాత గ్రామం (ఓల్డ్ విలేజ్)లో హెచ్.నెం.4-3-26 నుండి 4-2-148/2 వరకు సీసీ రోడ్డు నిర్మాణం.సీసీ రోడ్డు నిర్మాణం రూ.19.85 లక్షలు,అత్తాపూర్ డివిజన్ వార్డు-61 తేజస్విని కాలనీలోని కేటీఆర్ స్విమ్మింగ్ పూల్ సమీపంలో,ఎమోరి హాస్పిటల్ వెనుక భాగంలో సీసీ రోడ్డు నిర్మాణం.స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు రూ.38.70 లక్షలు,వార్డు-61 పాండురంగనగర్,ఉమా నిలయం పరిధిలో హెచ్.నెం.4-7-154/3/118 నుండి హెచ్.నెం.4-7-154/3/116/1 మరియు 4-7-154/3/A/B/3 వరకు 600ఎంఎం డయా ఆర్ సి సి పైప్‌లైన్,రోడ్డు పునరుద్ధరణ పనులు,మంజూరైన ఈ పనులన్నింటినీ ఏజెన్సీల (కాంట్రాక్టర్ల) ద్వారా నాణ్యతా ప్రమాణాలతో,నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు,కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జీహెచ్ఎంసీ అధికారులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) :** కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన కావలి శాంతయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్తపేట మాజీ పీఏసీఎస్ చైర్మన్ గంధ్ర జగదీశ్వర్ గౌడ్ రూ.5000, గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు రూ. 1000,తెలంగాణ రాజు రూ. 1,000 ,చీమల శ్రీనివాసులు రూ.500, టేకుల కోటేశ్వర్ రూ.500, కావలి పెద్ద నరసింహ రూ.500, కావలి నరసింహ రూ.500 చొప్పున విరాళాలు అందించారు.మొత్తం రూ.10,000లను బీఆర్ఎస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు, మాజీ సర్పంచ్ గంధ్ర లక్ష్మమ్మ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** రెజొనెన్స్ పాఠశాలలో ఇంటర్నేషనల్ యోగా డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాల డైరక్టర్ నీలిమ మాట్లాడుతూ యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ ఏ విధంగా మెరుగు పరుచుకోవచ్చో విపులంగా వివరించారు. యోగా అనేది 5000 సంవత్సరాల నుండి భారత దేశంలో ఉన్న జ్ఞానము యొక్క అంతర్భాగం. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామం కేవలం కొన్ని శారీరిక కదలికలు(ఆసనాలు) ఇంకా శ్వాసప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు. కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి కలయిక. విజ్ఞానశాస్త్ర ప్రకారము యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానం అని విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అద్యాపక సిబ్బంది విద్యార్థులతో యోగా అసనాలు ఎలా వేయాలో వివరంగా తెలిపి వారిచేత ఆసనాలు వేయించారు.పాఠశాల డైరక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా, మంచి ఆహారపు అలవాట్లను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తూ ఉన్నత స్థాయిని అదిరోహించవచ్చని యోగాసనాలు శరీరానికి ధృఢత్వాన్ని,శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారెన, చిన్నవారైన ఆసనాలు వేయటానికి ఇష్టపడతారు.సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనుకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుందని విద్యార్థులకు వివరించారు.పాఠశాల డైరెక్టర్ కె. శ్రీధర్ రావు మాట్లాడుతూ అనతి కాలంలోనే యోగాని ప్రపంచమంతా గుర్తించి సంవత్సరంలో ఒక రోజును కేటాయించటం చాలా సంతోషం. ప్రతిరోజూ యోగా చేయటం వలన, పిల్లలు, పెద్దలు అందరు ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా - అభివృద్ధికి క్రీడలు

## - గ్రామ సర్పంచ్ శశిరేఖ



**కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) :** కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులందరితో యోగా సాధన చేయించి, యోగా వల్ల కలిగే శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత వంటి ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరించారు. అలాగే యోగా ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించారు.అనంతరం స్పోర్ట్స్ డే సందర్భంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెలు, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.కార్యక్రమం అనంతరం మధ్యాహ్న భోజన పథకం, క్రీడా సామగ్రి, పాఠ్యపుస్తకాల అందుబాటు తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఉపాధ్యాయ బృందం, వార్డు సభ్యులు పాల్గొని విద్యార్థులతో కలిసి సందడి చేశారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు..

## - యాప్ గందరగోళంతో సిరికొండలో పడిగాపులు



**సిరికొండ, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిరికొండ మండల కేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రం వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ విధానంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో యూరియా పంపిణీ ప్రక్రియ నత్తనడకన సాగుతున్నట్లు రైతులు వాపోతున్నారు.మండుటెండలో క్యూలలో నిలబడుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల సాగుకు అత్యవసరమైన సమయంలో యూరియా అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్ కారణంగా పంపిణీ ఆలస్యం కావడం, సర్వర్ సమస్యలు తరచూ ఎదురవడం వల్ల రైతులు పలు మార్లు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే యాప్ విధానాన్ని సరళీకృతం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరత లేకుండా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# గురు తెలియని శవానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం శ్రీనివాసరావు



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం జీఆర్పీ పోలీస్ పరిధిలోని బోనకల్ మోటమర్రి రైల్వేస్టేషన్లో మధ్యలో 30 సంవత్సరాల గుర్తుతెలియని యువకుడు ఈ నెల 17న రైలు నుండి జారిపడి మృతి చెందాడు. ఈ మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతుడి కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని లిఖిత పూర్వకం గా పత్రం అన్నం ఫౌండేషన్ కి ఇచ్చారు . అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే పోలీస్ వారు, వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠదామానికి తరలించి దాన సంస్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ భవన్ సత్యాగ్రహ దీక్షకు కేశంపేట కాంగ్రెస్ నాయకుల సంఘీభావం




**కేశంపేట,(జర్నలిస్ట్ ఫైల్):** తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను నిరసిస్తూ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షకు కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపా రు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఓటు హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, దానిని బలహీనపరిచే ఎలాంటి ప్రయత్నాలనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధ సంస్థల స్వతంత్రతను దెబ్బతీసే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆందోళ న వ్యక్తం చేశారు."ఓటు చోరీ అంటే ప్రజల తీర్పును చోరీ చేసినట్టే, సీటు చోరీ అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్టే. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుంది" అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మల్లేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## బుగ్గవీటి కోటేశ్వరరావు దశదిన కర్మకు హాజరైన పలువురు ప్రముఖులు



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** టీడీపీ ఖమ్మం పార్లమెంట్ పార్టీ కన్వీనర్, టీటీడీపీ నేత డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వియ్యంకుడు, రిటైర్డ్ ఇంజనీరు బుగ్గవీటి కోటేశ్వరరావు దశదిన కర్మ కార్యక్రమం శనివారం ఖమ్మం నగరంలో గల గొరిల్లా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తో కలసి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అలానే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాయల నాగేశ్వరరావు, నల్లమల వేంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, కేతినేని హరీష్, వనమా వాసు, కనగాల సాంబశివరావు, కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణప్రసాద్, సీతయ్య, విజయ్, మల్లాది హనుమంతురావు, రాంబాబు సహ పలువురు ప్రముఖులు హాజరై నివాళ్లు అర్పించారు. అలానే వారి కుటుంబ సభ్యులు బుగ్గవీటి శ్రీధర్, డా. బుగ్గవీటి సమత, బుగ్గవీటి గౌతమ్, అఖిల లతో కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మాట్లాడి పరామర్శించారు.

## ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతోనే రిటైర్డ్ సంఘ భవనంకు స్థలం కేటాయించిండ్రు



**సదాశివపేట, (జర్నలిస్ట్ ఫైల్) :** పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంగం భవన నిర్మాణం కోసం సర్వేనెంబర్ 108 కందకం గల 250 గజాలు స్థలము వాటర్ ట్యాంక్ దుర్గమ్మ మందిర్ దగ్గర గల స్థలాన్ని 2005 సంవత్సరంలో అప్పటి ఎంపీ ఆలే నరేంద్ర ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డిలా ఆధ్వర్యంలో స్థలము కేటాయించి భూమి పూజ చేయడం జరిగిందని. సదాశివపేట రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మల్లేశం తెలిపారు. శనివారం సంఘ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి అట్టి స్థలంలో పంద్రాగస్టు. 26 జనవరి సందర్భంగా జెండాలు ఎగరవేయడం జరిగిందని అనివార కారణాలవల్ల భావన నిర్మాణం చేయలేక పోయామని. ప్రస్తుతం అట్టిస్థలాన్ని గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని

మాకు కేటాయించిన స్థలానికి రక్షణ కల్పించాలని పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తెలపడం జరుగుతుంది. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్కు మరియు మున్సిపల్ కమిషనర్ కు. స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఇట్టి స్థలం లో భవనం నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ విలేకరులతో సమావేశంలో రిటైర్డ్ సంఘం పూర్వ అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప. జిల్లా కౌన్సిల్ సభ్యులు అంబటి విశ్వనాథం. కార్యదర్శి తుక్కుడేదాస్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మనసుకు ప్రశాంతత, శరీరానికి శక్తి 'యోగా'నే జీవితానికి స్ఫూర్తి



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ముందస్తు సంబరాలను శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం లను నిర్వహించి హుషారుగా గడిపారు. విద్యార్థులు పలు రకాల యోగాసన భంగిమలను వేసి, 12 రకాల సూర్య నమస్కారాలను ప్రదర్శించారు. యోగా గురువు సూచనల మేరకు ధ్యానం ను నిష్టగా నిర్వహించారు. వివిధ రకాల యోగాసన భంగిమలతో పాఠశాల మైదానం కనువిందు చేసింది.ఈ సందర్భంగా యోగాసనాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచానికి మన భారతదేశం ఇచ్చిన గొప్పకానుక యోగ అని తెలిపారు. యోగాసనాలు ప్రతి ఒక్కరిని నిత్యం ఉత్తేజకరంగా ఉంచుతుంది అని తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానం ఉపయోగపడతాయని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తండ్రి గొప్ప హీరో అని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్–రెవెన్యూ జాయింట్ సర్వే, భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలి - కలెక్టర్ అంకిత్



**దమ్మపేట, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలో ఫారెస్ట్–రెవెన్యూ జాయింట్ సర్వే,నాన్–క్యాడస్ట్రల్ సర్వే,నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దమ్మపేట మండలం అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్–క్యాడస్ట్రల్ సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియ, భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు విధానాలను అడిగి తెలుసుకుని పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం దమ్మపేట మండలం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్–రెవెన్యూ జాయింట్ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.అటవీ రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించి,భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని ఆదేశించారు.శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్–రెవెన్యూ జాయింట్ సర్వే పనులు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు వివరించారు.దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించి,ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ,సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పనులకు ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఫారెస్ట్–రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే, భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు,దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు,సర్వేయర్ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత నిచ్చిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సాదినేని భాస్కరరావు, అన్నపూర్ణమ్మ దంపతులు



**ఖమ్మం, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :** వైరా మున్సిపాలిటీ ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాల గోడలకు పెయింట్స్ వేయించడం కోసం హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఖమ్మం వారు సాదినేని భాస్కరరావు, అన్నపూర్ణమ్మ దంపతులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖా ధికారి చావా శ్రీనివాసరావు, యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహ రావుకు అందించారు.ఈ సందర్భంగా పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి కోసం ఆవాస ప్రాంతంలోని పెద్దల సహకారంతో పదిమంది నూతన విద్యార్థుల అడ్మిషన్లు చేసిన పాఠశాల ఉపాధ్యాయులు అభినందనీయులని తెలిపారు. అదేవిధంగా పాఠశాల గోడలకు పెయింట్స్ నిమిత్తం ఆర్థిక సహకారం అందించిన సాదినేని భాస్కరరావు అన్నపూర్ణమ్మ దంపతుల దాతృత్వం గొప్ప అభినందనీయమని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చాలా పాఠశాలలకు మౌలిక వసతులకు సమకూర్చటంలో యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) అభినంద నీయులని రిటైర్ అయినా సరే ఉపాధ్యాయుల కోసం పాఠశాల కోసం అనునిత్యం కష్టపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహా రావు, ఉపాధ్యాయులు బిరెల్లి రామకృష్ణ, పిఆర్పిఏ జిల్లా కోకన్వీనర్ కొండలరావు, పిఆర్టియు వైరా మండల మాజీ అధ్యక్షులు కొత్తా శ్రీనివాసరావు, పిఆర్టియు సీనియర్ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మద్దినేని పాపారావు, తల్లాడ మండల పిఆర్టియు అధ్యక్షులు అద్దంకి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరిని సన్మానించిన సర్పంచ్ సులోచన దావీదు



**బోనకల్, (జర్నలిస్ట్ ఫైల్) :** జానకిపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో బాగంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి సులోచనదావీదు,పంచాయతీ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ వార్డు సభ్యుల తో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభ అనంతరం టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొంటున్న ఇదే గ్రామానికి చెందిన గద్దల సిరిని సన్మానించారు.క్రీడాకారిణి సిరిని ఉద్దేశించి శ్రీమతి కర్లకుంట సులోచనదావీదు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సి.యం కప్ క్రీడా పోటిలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిందని సర్పంచ్ అన్నారు.రిటైర్డ్ ASI శ్రీ కర్లకుంట దావీదు మాట్లాడుతూ సిరి క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్స్ తో పాటు ఇంకా అనేక పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యి తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ – 17 బాలికల విభాగంలో కేరళ,తమిళనాడు రాష్ట్రల వేదిక గా జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొని తన ప్రతిభ ను కనబరిచిందని తెలిపారు.జానకీపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో ఆడుచున్నందుకు తన ఆనందాన్ని వ్యక్త పరుస్తూ క్రీడాకారిణి సిరిని మోమెంట్ తో పాటు శాలువా కప్పి తన బహుమతిగా ఐదు వేల రూపాయలు నగదును ఇచ్చి సత్కరించారు.అంతేకాకుండా క్రీడా రంగంలో రాణించి జానకీపురం గ్రామం నుండి తెలంగాణ రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల యందు జాతీయ స్థాయి లో రాణిస్తున్న సిరిని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.చిన్న వయసులోనే టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించి చక్కటి ప్రతిభను కనబరుస్తున్న సిరిని గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ భూపతిరావు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు అభినందించారు.టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణించడానికి ఖమ్మం ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇస్తున్న కోచ్ శ్రీ ఓలేటి సాంబమూర్తి కఠోరమైన క్రీడా శిక్షణ,క్రమశిక్షణ సూచనలు,సలహాల వల్లే ఈ స్థాయి కి వెళ్లగలిగిందని సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## బడి బయట విద్యార్థిని పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ శంకర్



**సంగారెడ్డి, జూన్ 21 (జర్నలిస్ట్ ఫైల్) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం సదాశివపేట మండలంలోని బడి బయట ఉన్న క్రాంతి కృష్ణ అనే విద్యార్థిని సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ మరియు మాజీ మండల విద్యాధికారి అంజయ్య కలసి ప్రభుత్వ రవీంద్ర మాడల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదొవ తరగతిలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని సూచించారు. బడి బయట విద్యార్థులు ఎక్కడైనా ఉన్నచో తమ కార్యాలయానికి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా సమితి నిర్వాహకులు వీర శైవ సమాజం అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజామొద్దీన్ పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐలో యోగా దినోత్సవం



○ ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా సాధన

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్) :** దైనందిన జీవిత దినచర్యలో యోగా సాధన ఒక భాగం కావాలని రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాలు, న్యాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి ప్రతిభాదేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో ఆదివారం ఉదయం ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే అంశంపై యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రతిభాదేవి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వైద్య విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శారీరక సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని అమె పేర్కొన్నారు. ప్రతిరోజూ 20 నుంచి 30 నిమిషాల పాటు యోగా సాధన చేయడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలు పొందవచ్చని సూచించారు. ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ కార్యదర్శి సోము కృష్ణమూర్తి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఆర్టిస్టిక్, రిథమ్, విన్యాస యోగా తదితర ప్రక్రియల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. గత పదకొండు ఏళ్లుగా కళాశాలలో యోగా శిక్షకులను నియమించి వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విధ్యార్థులు సిబ్బందికి యోగా శిక్షణ ఇప్పించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. లక్ష్మీనారాయణ, ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ కోశాధికారి కొమ్మారెడ్డి బాపిరెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ మణి అక్కినేని, డైరెక్టర్లు డాక్టర్ నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్, డాక్టర్ పోలవరపు రాఘవరావు, డీన్ డాక్టర్ ఎన్. లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.ఎస్. కుమార్ చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి. ఫణీంద్ర, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వి. వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ టి. గురునాథం, మోగా మాస్టర్ శ్రీనివాస్ వైద్యులు, విధ్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈశాన్య రాష్ట్రాలలో గిరిజన జీవన విధానంపై అధ్యయనం



○ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహర ప్రసాద్

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ఈశాన్య రాష్ట్రాలలో గిరిజన జీవన విధానం , అయా రాష్ట్రాలు కల్పిన సంక్షేమ మరియు అభివృద్ధి సౌకర్యాలపై అధ్యయనం చేపట్టినట్లు, రాష్ట్ర గిరిజన సంక్షేమ అభివృద్ధికి తీసుకోవాలసిన అంశాలను నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి త్వరలో అందచేయటం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహర ప్రసాద్ తెలిపారు. ఆదివారం వివరాలను వెల్లడించారు. ఇటీవల సిక్కిం డార్జిలింగ్ అస్సాం ఇండియా బోర్డర్ లైన్ నేపాల్ తదితర ప్రాంతాలో పర్యటించటం జరిగిందన్నారు. ఆయా రాష్ట్రాల గిరిజనులు, గిరిజన విద్యార్థులతో మాట్లాడి, ఆయా రాష్ట్రాలలో అమలవుతున్న గిరిజన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు . వారి జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధి, సౌకర్యాలు తదితర విషయాలను సమగ్రంగా తెలుసుకోవటం జరిగిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు తదితర అంశాలను నివేదిక రూపంలో పొందుపరిచటం జరిగిందన్నారు. రాష్ట్ర గిరిజనుల సంక్షేమానికి అభివృద్ధికి సౌకర్యాల కల్పనకు తీసుకోవాలసిన చర్యలను నివేదిక రూపంలో సీఎం దృష్టికి తీసుకువెళ్లి మెరుగైన పథకాలను, సౌకర్యాలను రాష్ట్ర గిరిజనులకు వర్తింపచేసేందుకు తన వంతు కృషి చేస్తానని నరహరిప్రసాద్ తెలిపారు.

# బ్రహ్మంగారిమఠంలో యోగాంధ్ర నిర్వహించని అధికార యంత్రాంగం

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రపంచ యోగా దినోత్సవం జూన్ 21 వ తేదీన జరుపుకునే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యచరణ చేపట్టిన బ్రహ్మంగారిమఠంలో అందులో ప్రముఖ పుణ్యక్షేత్రంలో యోగాంధ్ర పక్షోత్సవాల ఊసే లేదు ముఖ్యంగా ఆదివారం అనగా ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టారు అయితే ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన బ్రహ్మంగారిమఠంలో అధికారులు ఎలాంటి యోగ డే నిర్వహించలేదని స్థానికులు భక్తులు తీవ్రంగా మండిపడ్డారు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న క్షేత్రంలో యోగా నిర్వహించి ఉంటే యోగా పట్ల మరింత అవగాహన ఉండేదని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి రాష్ట్ర జాతీయ స్థాయి కార్యక్రమాలను పుణ్యక్షేత్రంగా గావించిన మఠంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** బ్రహ్మంగారిమఠం శ్రీ వాసవి వీరబ్రహ్మేంద్ర ఆర్యవైశ్య నిత్య అన్నదాన సంఘం వారి ఆధ్వర్యంలో తిరుపతి అరవింద ఐ హాస్పిటల్ వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరానికి సుమారు 200 మంది పేషెంట్లు రాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి 26 మందిని వారి ఉచిత వాహనంలో తిరుపతి అరవింద ఐ హాస్పిటల్ నందు ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి సోమవారం బ్రహ్మంగారిమఠం కి చేర్చుతారని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు ఈ కార్యక్రమం ఆర్యవైశ్య అన్నదాన సంఘం అధ్యక్షులు బచ్చు రాజా మరియు కమిటీ సభ్యులు సుంకు సిద్దయ్య దర్శ రామచంద్రయ్య బింగి సుధాకర్ కొత్త కృష్ణమూర్తి నిర్వహించడం జరిగింది వైద్య శిబిరం అనంతరం అరబిందో ఐ హాస్పిటల్ సిబ్బందిని వాసవి సంఘం వారు ఘనంగా సత్కరించారు.

# 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి ఆదర్శం

○ ప్రజల మధ్య ఉండి పనిచేసే నాయకత్వమే నిజమైన ప్రజాసేవ

○ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



**పెదకూరపాడు(జర్నలిస్ట్ ఫైల్):** ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేపట్టిన "100 రోజులు - 100 గ్రామాలు" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలోని 100కు పైగా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల్లోనే సమస్యలను పరిష్కరించడం, పరిష్కారం అవసరమైన అంశాలను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ప్రజాకేంద్రీకృత పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని పెమ్మసాని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, సాగునీటి రంగాల్లో పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

అమరావతి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు జరిగినప్పటికీ రైతుల త్యాగాన్ని గౌరవిస్తూ రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అమరావతి కోసం 29 వేల మంది రైతులు అందించిన 34 వేల ఎకరాల త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.

పెదకూరపాడు నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా రూ. 286 కోట్లకు పైగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రానున్న రోజుల్లో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత వేగం పెంచుతామని తెలిపారు.

కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యోగా జీవితంలో భాగమవ్వాలి : ఎమ్మెల్యే నసీర్

○ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

○ ఆరోగ్యమే అసలైన ఐశ్వర్యం

○ ఓంకార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగ పోటీల నిర్వహణ

○ విజేతలకు బహుమతులు అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ సంస్కృతిని ప్రపంచానికి అందించిన అద్భుతమైన కానుక యోగా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. యోగ దినోత్సవ సందర్భంగా ఓంకార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ పోటీల విజేతలకు స్థానిక తూర్పు కార్యాలయంలో బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చైత్రమేతగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు అనంతరం యోగ గురువులకు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శరీరాన్ని, మనస్సు, ఆత్మను ఒకదానితో ఒకటి అనుసంధానించే ఒక గొప్ప జీవన విధానం యోగా అని చెప్పారు.. ఇది కేవలం కొన్ని శారీరక వ్యాయామాలు, ఆసనాలకు మాత్రమే పరిమితమైనది కాదని, యోగా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు యోగా గురువులు జుజ్జూరి శ్రీనివాసరావు, ఎస్వీ నాగేశ్వరరావు, అంకమ్మ రావు, పాలేపల్లి వెంకటరమణ ఎంతో చిత్తశుద్ధితో యోగాసనాలు నేర్పించారని చెప్పారు. యోగాను మనలో భాగం చేసుకుంటే జీవితం ఆనందయోగంగా మారుతుందన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారని, యోగ ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పొందే అవకాశం ఉందని తెలిపారు. మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే ఆరోగ్యం సాధ్యపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఏటా యోగా వేడుకలు నిర్వహించడం చాలా మంచి విషయమని ఎమ్మెల్యే తెలిపారు.

# ఎంటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలి

○ వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1998, 2008 డీఎస్సీల ద్వారా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమితులైన ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ జంషీద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉపాధ్యాయులు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, పదోన్నతులు, ఇతర సేవా ప్రయోజనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూనే విద్యా రంగానికి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. గతంలో ప్రభుత్వం వీరికి కల్పించిన ఉద్యోగాలు కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా మానవతా దృక్పథంతో తీసుకున్న నిర్ణయమని, అదే స్ఫూర్తితో సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.

ప్రస్తుతం నిర్వహించనున్న కౌన్సెలింగ్‌లో సొంత మండలం లేదా సమీప మండలాల్లో పోస్టింగ్‌లు వచ్చేలా ఖాళీలను చూపించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మైదాన ప్రాంతాల్లో అవకాశాలు కల్పించాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ కోరింది.

1998 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు జరిగిన దీర్ఘకాల నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని, 12 నెలల పూర్తి వేతనం చెల్లించాలని, పదవీ విరమణ వయస్సును ఇతర ఉపాధ్యాయుల మాదిరిగానే 62 సంవత్సరాలుగా నిర్ణయించాలని డిమాండ్ చేసింది. ప్రతి సంవత్సరం నిర్వహించే కౌన్సెలింగ్ విధానాన్ని పునఃసమీక్షించి శాశ్వత పరిష్కారం చూపాలని, గతంలో అందించిన సేవలను గుర్తించి తగిన సేవా ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు.

# జెయంజె మహిళా కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** స్థానిక జె.యం.జె మహిళా కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ శాంత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలనే భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ రోజ్లీ మాట్లాడుతూ జూన్ 21న యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి గల కారణాలను ఆమె వివరించారు. అదేవిధంగా ఉత్తరార్ధగోళంలో ఈ రోజున అత్యధిక పగటి సమయం ఉంటుందని, ప్రకృతిలో సమతుల్యతను సూచించే ఈ రోజును యోగా దినోత్సవంగా ఎంపిక చేశారని ఆమె తెలియజేశారు. 2015 జూన్ 21 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని,

యోగా ద్వారా మన ఆలోచనలను సరైన మార్గంలో మలుచుకోవచ్చని, ఇంద్రియాలను నియంత్రించుకొని మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి, భగవంతునిపై ధ్యాస నిలిపేందుకు యోగా ఎంతో సహాయపడుతుందని ఆమె అన్నారు

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె.యం.జె కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో 35 సంవత్సరాలు అధ్యాపకులుగా పనిచేసిన విశ్రాంత అధ్యాపకురాలు కె. నిర్గుణ, ఇంటర్ విభాగంలో క్లార్క్‌గా పనిచేసిన రాజారావు పాల్గొన్నారు. యోగాలో నిష్ణాతులైన పలువురు ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థినులకు సూచించారు. అలాగే ఆరోగ్యం, పోషకాహారం మరియు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ డా. కె. అరుణ సుజాత , కెమిస్ట్రీ విభాగం డా. నిర్మల జ్యోతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. దాసరి విజయలక్ష్మి, ఎన్సిసి ఆఫీసర్ ఎస్తేర్ , అధ్యాపకులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన విధానంలో యోగా భాగం కావాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్):** ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవన విధానంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వినుకొండ రూరల్ పరిధిలోని నిర్మల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విద్యార్థులతో కలిసి జీవీ ఆంజనేయులు యోగాసనాలు వేశారు.

ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. యోగా అనేది మన పూర్వీకులు, ఋషులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల ద్వారా మనకు అందించిన అమూల్యమైన వరం అని కొనియాడారు. ప్రస్తుత ఆధునిక, బిజీ జీవన విధానంలో మనుషులకు తెలియకుండానే మానసిక ఒత్తిడి పెరిగిపోతోందని, ఫలితంగా చిన్న వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్లు ఉన్నా ఆరోగ్యం లేకపోతే వ్యర్థమని, ఆరోగ్యాన్ని మించిన మహాభాగ్యం మరొకటి లేదని ఆయన స్పష్టం చేశారు. యోగా మరియు ప్రాణాయామం చేయడం ద్వారా శరీరంలోని కోట్ల కణాలకు ఆక్సిజన్ అంది అవి యాక్టివేట్ అవుతాయని, దీనివల్ల ఆలోచనా విధానం అద్భుతంగా మెరుగై, ఒత్తిడి తగ్గి నిత్యం ఆనందంగా ఉండవచ్చని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు మన యోగాను ఆచరిస్తున్నాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో యోగాను అలవాటు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను సాధన చేస్తూ 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

# కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసానిని కలిసిన రాయపూడి రైతులు



○ సమస్యలను సీఆర్‌డీఏ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా ఇటీవల సీఆర్‌డీఏకు భూములు అప్పగించిన రాయపూడి గ్రామ రైతులు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆదివారం కొలనుకొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

అమరావతి భూ సేకరణ ఫేజ్-1లో భూములు ఇవ్వని రాయపూడి రైతులతో గతంలో పెమ్మసాని చంద్రశేఖర్ చర్చించిన నేపథ్యంలో, ప్రస్తుతం తమకు సంబంధించిన పలు సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కమర్షియల్ ప్లాట్ల కేటాయింపు, వీధి పోటు (రోడ్ యాక్సెస్), లేఅవుట్‌కు సంబంధించిన అంశాలపై వినతులు సమర్పించారు.

రైతుల సమస్యలను సీఆర్‌డీఏ అధికారులు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పెమ్మసాని హామీ ఇచ్చారు. అమరావతి అభివృద్ధి కోసం భూములు అందించిన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

తమ సమస్యలపై స్పందించిన పెమ్మసానికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులకు న్యాయం జరిగే వరకు కృషి కొనసాగిస్తామని పెమ్మసాని పేర్కొన్నారు.

# నీట్ (యూజీ)-2026 పునఃపరీక్షకు పటిష్ట పోలీస్ బందోబస్తు



○ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పునఃపరీక్ష సందర్భంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 26 పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సురక్షిత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు. ఎస్పీ స్వయంగా పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థుల తనిఖీలు, హాల్ టికెట్లు, గుర్తింపు కార్డుల ధృవీకరణ ప్రక్రియ, మహిళా అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ సదుపాయాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. సున్నితమైన కేంద్రాల వద్ద అదనపు బందోబస్తు కల్పించారు. మాల్‌ప్రాక్టీస్‌లు, అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా పర్యవేక్షణ కొనసాగించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రథమ చికిత్స, అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.

# ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమం




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లా జైలు, గుంటూరులో ఆదివారం యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా శిక్షకులు ఖైదీలు, జైలు సిబ్బందికి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, శ్వాస వ్యాయామాలపై శిక్షణ అందించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని వివరించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది ఖైదీలు, 60 మంది జైలు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా జైలు అధికారులు మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని తెలిపారు. జైళ్లలో ఖైదీల శారీరక, మానసిక వికాసానికి యోగా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఎ.బి. కాంతరాజ్, జైలర్ సి. హెచ్. కిరణ్, వై. శ్రావణ్ కుమార్, డిప్యూటీ జైలర్లు ఎ. కళ్యాణ్ బాబు, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పాలన : ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంటే వైసీపీ కావాలనే విషప్రచారం చేస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. తెనాలిలోని కొత్తపేట రామకృష్ణ కళాక్షేత్రంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని రంగాల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులను ప్రజలు మరచిపోలేదన్నారు.

### అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ విషప్రచారం: నక్కా ఆనందబాబు

మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతోందన్నారు. సూపర్ సిక్స్, పీ4 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న విమర్శలు వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జూన్ 23న ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ సెక్రటేరియట్ కీలక సమావేశం

- ఉద్యమ కార్యాచరణపై చర్చించనున్న ఉద్యోగ సంఘాల నేతలు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, ముఖ్యంగా ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను రూపొందించే దిశగా ఏపీ జేఏసీ అమరావతి కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ నెల 23వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు విజయవాడ లెనిన్ సెంటర్‌లోని రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతిలో భాగస్వామ్యంగా ఉన్న డిపార్ట్‌మెంట్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, ఉద్యమ కార్యాచరణ కమిటీ చైర్మన్ టి.వి. ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 7న విజయవాడలో 28 జిల్లాల నాయకత్వంతో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా శాఖాపరమైన ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహించడం, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులను, ఉద్యోగులను సన్నద్ధం చేయడం, వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఉద్యమ కార్యాచరణ కమిటీ నిర్ణయం మేరకు 28 జిల్లాల్లో జిల్లా కార్యవర్గ సమావేశాలు, పత్రికా సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగుల ప్రధాన డిమాండ్లతో బ్యానర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులకు వాస్తవ పరిస్థితులను వివరించడం, ఆయా జిల్లాల మంత్రులను కలిసి ఉద్యోగుల డిమాండ్లపై వినతిపత్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను సమావేశంలో ఖరారు చేస్తామని ఏపీ జేఏసీ అమరావతి నాయకులు తెలిపారు.

## యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి



- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పేమసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్, జిల్లా అధికారులు, యోగా గురువులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు. యోగా శరీరం, మనసు మధ్య సమతుల్యతను పెంచి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుందని అన్నారు.
ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ "యోగ ఫర్ హెల్తీ ఏజింగ్" అని పేర్కొంటూ వృద్ధాప్యంలో ఎదురయ్యే అనేక శారీరక, మానసిక సమస్యలను తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. యోగాను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ సాధన చేయాలని, ఆధునిక జీవనశైలిలో సంప్రదాయ యోగ విధానాలను తిరిగి ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సూచించారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని, వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు లేక ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను గుర్తించి సమస్యను పరిష్కరించాలని, క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు గ్రాస్ శాలరీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# యోగా ప్రపంచాన్ని ఏకం చేస్తున్న మహా ఉద్యమం: ప్రధాని మోదీ

- ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగా ఎంతో అవసరం

**కోల్‌కతా (జర్నలిస్ట్ ఫైల్):** యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాను కేవలం ప్రత్యేక సందర్భాలకు పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.
జూన్ 21 భూమిపై కొన్ని ప్రాంతాల్లో ఏడాదిలోనే సుదీర్ఘమైన రోజుగా ఉండటం వల్ల ఈ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఎంపిక చేశామని ప్రధాని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేలాది ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, భారతదేశంలో హిమాలయాల నుంచి సముద్ర తీరం వరకు యోగా చైతన్యం కనిపిస్తోందని పేర్కొన్నారు.



యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనసు, ఆలోచనల మధ్య సమతుల్యతను కల్పించే జీవన విధానమని మోదీ వివరించారు. జీవనశైలి కారణంగా పెరుగుతున్న వ్యాధులు, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ప్రపంచ శాంతి, సమగ్ర మానవ సంక్షేమానికి మార్గం చూపుతుందని అన్నారు.
ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని ప్రధాని తెలిపారు. వయస్సు పెరిగినా శారీరక సామర్థ్యం, ఉత్సాహం, మానసిక ప్రశాంతత తగ్గకుండా ఉండేందుకు యోగా దోహదపడుతుందని చెప్పారు. అన్ని వయసుల వారు యోగాను ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు.
ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యాయి. యోగా ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి ప్రతీకగా ప్రపంచ ఉద్యమంగా మారిందని పేర్కొంది.
2014లో ఐక్యరాజ్యసమితి వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను ప్రధాని మోదీ తీసుకురాగా, 175 దేశాలు మద్దతు తెలిపాయి. 2015 జూన్ 21న తొలిసారిగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడింది. అప్పటి నుంచి యోగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు నడిపిస్తోంది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్. మధుకర్

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్ పాల్గొన్నారు.
యోగా గురువు రామ్ దేవ్ బాబా మార్గదర్శనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధుకర్ యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను వివరించిన ఆయన ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని





సూచించారు. కార్యక్రమంలో పలువురు యోగా సాధకులు, ప్రజలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర విజయానికి అధికార యంత్రాంగం విశేష కృషి



- అధికారులు, ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు
- ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా ఏపీ ఉందని వెల్లడి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** కృష్ణానది తీరాన నిర్వహించిన చారిత్రాత్మక యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడంలో అధికార యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. కార్యక్రమం కోసం శ్రమించిన వైద్యారోగశాఖ, ఆయుష్, ఇతర అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు నేడిక్కడ ఓ ప్రకటన జారీ చేశారు.
ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయకత్వంలో మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, కట్టుదిట్టమైన ఏర్పాట్లు, శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్లే కార్యక్రమం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు.
కార్యక్రమ నిర్వహణలో అధికారులు, ఉద్యోగులు చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ప్రశంసనీయమని అన్నారు. ఇదే సమయంలో జిల్లాలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని చెప్పారు. కోటి ఏడు లక్షల మంది ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి యోగాసనాలు వేయటం అద్భుత విషయం అన్నారు.
2025లో మాదిరిగానే 2026లోనూ యోగాశీధ్ర కార్యక్రమాల నిర్వహణలో ఏపీ స్టేట్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఇది తనను ఎంతగానో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

## యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక

- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో యోగ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన జిల్లా అధ్యక్షుడు పరశురామరాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా గొప్ప సాధనమని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని



సూచించారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, మనసు, శరీరం, ప్రకృతి మధ్య సమతుల్యతను కల్పించే జీవన విధానమని తెలిపారు.
ప్రపంచమంతా యోగామయం కావాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచ వేదికపైకి తీసుకువచ్చారని అన్నారు. నేడు వందలాది దేశాలు యోగాను ఆరోగ్యకరమైన జీవన విధానంగా స్వీకరించడం భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.
భారతీయ సంస్కృతిలోని "వసుధైవ కుటుంబకం" సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను "యోగా ఆంధ్ర"గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాను గ్రామ స్థాయి వరకు తీసుకెళుండటం అభినందనీయమని తెలిపారు.
యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, ఎలాంటి హక్కులు ప్రకటించకుండా మానవాళి శ్రేయస్సు కోసం అందుబాటులో ఉంచిన గొప్ప జ్ఞానమని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు


# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగానే పునాది

- యోగాంధ్ర ద్వారా యోగాను ప్రజల జీవితాల్లో భాగం చేయాలనే లక్ష్యం
- యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి అత్యుత్తమ మార్గం
- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** యోగాను భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు.
12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ , గుంటూరు మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు. అంతర్జాతీయా యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ న్యూ ఢిల్లీ నుండి పాల్గొన్న కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని , ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. అనంతరం ఆయుష్ శాఖ యోగా ఇన్స్ట్రక్టర్ వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగాభ్యాసాలు చేయించారు. గుంటూరు నటరాజ్ అకాడమీ యోగా గురువు విజయ గౌరీ నేతృత్వంలో సూర్యమంత్రంతో సూర్య నమస్కారాలు , యోగా ద్వారా సమతుల్య ఆహారాన్ని ఎలా తీసుకోవాలి అనే అంశాన్ని నృత్య ప్రదర్శన ప్రదర్శించారు.
అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగం కేవలం వ్యాయామం మాత్రమే కాదు, శరీరం – మనసు – ఆత్మ మధ్య సమతుల్యతను తీసుకువచ్చే జీవన విధానమన్నారు. ఆలోచనకు స్పష్టత, ఆవేశానికి నియంత్రణ, జీవితానికి సమతుల్యతను అందించే మార్గమే యోగ. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన భారతదేశం అందించిన గొప్ప బహుమతి యోగ. లి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి కృషితో యోగా ప్రపంచ వ్యాప్తంగా మరింత విస్తరించి, అంతర్జాతీయ గుర్తింపు పొందిందన్నారు. నేడు 177 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం భారతదేశానికి గర్వకారణమన్నారు.



ఒత్తిడితో కూడిన ఆధునిక జీవనశైలిలో యోగం ప్రతి ఒక్కరికీ అత్యవసరమని , శరీరాన్ని దృఢంగా, మనసును ప్రశాంతంగా, ఆలోచనలను సానుకూలంగా మార్చే శక్తి



యోగానికి ఉందన్నారు.
యోగం ద్వారా ఆరోగ్యవంతమైన వ్యక్తులు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని , యువత మొబైల్ ఫోన్లు, స్క్రీన్‌లకు పరిమితం కాకుండా యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచారు. జూన్ 21 ఒక్క రోజు మాత్రమే కాకుండా ప్రతి రోజూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. యోగా చేసే దేశం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్యమైన దేశంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.
జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ భారత దేశం యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిందని , ఒక దేశ పౌరునిగా ఇందుకు చాలా గర్వపడుతున్నానని పేర్కొన్నారు. యోగాను 175 దేశాలు దత్తత చేసుకున్నాయని , సుమారు 190 దేశాలు అమలు చేస్తున్నాయన్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ప్రపంచానికి భారతదేశం



నేర్పించ్చిందన్నారు.
గౌరవ ముఖ్యమంత్రి ఈ సంవత్సరం మెగా క్యాంపెన్ లో లాంచ్ చేసి 15 రోజులు పెట్టడం జరిగింది. గత సంవత్సరం ఒక నెల రోజుల పాటు క్యాంపెన్ పెట్టి ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా విశాఖపట్నం లో సుమారు మూడు లక్షల మందితో యోగా చేయడం జరిగిందన్నారు. ఈ 15 రోజుల యోగా క్యాంపెన్ గుంటూరు జిల్లా నుండి 11 వేల మంది ట్రైనర్లను గుర్తించి , అనేక స్థాయిలలో పోటీలు నిర్వహించి సుమారు 4.50 లక్షల మంది వరకు రిజిస్టర్ అయి యోగా ప్రాక్టీస్ చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంప్ వరకే కాకుండా యోగాను మన జీవన శైలిలో ఒక భాగస్వామ్యం చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి పులుపునిచ్చారన్నారు. మనం ఎప్పుడు చూడని కొత్త రోగాలు చూస్తున్నామని 40 సంవత్సరాల వయస్సుకే అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కుంటున్న సమయంలో మన పూర్వీకులు అందించిన యోగా ఒక వరమన్నారు. దీనిని మరచిపోకుండా ప్రతి రోజు దినచర్యలు భాగం చేసుకుంటే దీని నుండి వచ్చే ఆరోగ్య ఫలితాలు కేవలం మనమే కాకుండా మన కుటుంబ సభ్యులు , మన సమాజం మన రాష్ట్రాన్ని కూడా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఈ క్యాంపెన్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మన జిల్లాను ఒక ఆరోగ్యమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ముందుకు వెళ్లాలని ఆశిస్తూ ఈ 12 వ అంతర్జీతీయ యోగా దినోత్సవం రోజునే కాకుండా ప్రతి రోజు ఒక గంట పాటు యోగా చేసి ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని కోరుకుంటు , ఈ యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ యోగా మన దేశంలో ప్రారంభం అయి ప్రపంచలోని 190 దేశాలు ఆచరిస్తున్నాయన్నారు. దేశ ప్రధాని మోడి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైందన్నారు. అన్ని దేశాలలో తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకుంటున్నాయని , మన దేశంలో కంటే కూడా ఇతర దేశాలలో యోగాను ఎక్కువ మంది అభ్యశిస్తున్నారన్నారు. దేశ ప్రధాని ఈ సంవత్సరం యోగాను "ఆరోగ్యం, జ్ఞానం మరియు ప్రపంచ శాంతి కోసం" అనే థీమ్ తో ప్రవేశపెట్టారన్నారు.
కార్యక్రమంలో డిఆర్ ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , ఆర్డిఓ కే.శ్రీనివాస రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి, జిల్లా అధికారులు , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు , మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు , ప్రజలు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467